


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 22 జనవరి 2026 పేజీలు 8


# సైబర్ వారియర్స్‌కు రాష్ట్ర స్థాయి గుర్తింపు



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** సైబర్ నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు సైబర్ అవగాహన కల్పించడంలో ఉత్తమ సేవలు అందించిన నల్ల గొండ జిల్లా సైబర్ వారియర్స్‌కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు చెందిన సైబర్ వారియర్ పోలీస్ కానిస్టేబుళ్లు కె. సత్యనారాయణ 1 టౌన్ పోలీస్ స్టేషన్, ఆర్. శ్రీనివాస్, 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లు తమ ప్రతిభకు గాను తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్. ప్రశంసా పత్రాలు అందుకున్న సైబర్ వారియర్ కానిస్టేబుళ్లను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా సైబర్ నేరాల నియంత్రణలో మరింత చురుకుగా పనిచేస్తూ ప్రజలకు రక్షణ కల్పించాలని ఆకాంక్షించారు. సైబర్ నేరాల నియంత్రణలో నల్లగొండ జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడం గర్వకారణమని జిల్లా పోలీస్ అధికారులు పేర్కొన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, సాంకేతిక చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్పి లక్ష్మీనారాయణ, టూ టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ ఎస్ఐ సైదులు తదితరున్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల ద్వారా మహిళలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ముందుకు తీసుకువెళ్ల డంలో డిపిఎంలు, ఏపీఎంలు ముఖ్యపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహిం చారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేం దుకు సాధ్యమైనంత మందిని సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని, కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని , గ్రామైక్య సంఘాల సమావేశాలు క్రమం తప్ప కుండా నిర్వహించాలని, బుక్కుల నిర్వహణ, రుణాలు పొందడం, తిరిగి చెల్లించ డం, రికార్డుల నిర్వహణపై శిక్షణ ఇవ్వాలని,జిల్లాలో స్వయంసహాయక మహిళా సంఘాల సభ్యులందరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉల్లాస్ అక్షరమాల కార్యక్ర మం లో చదువుకునేలా చర్యలు తీసుకోవాలని ,ఇప్పటివరకు ఈ కార్యక్రమా లకు హాజరు కాని వారిని గుర్తించి హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని , మొదటి బ్యాచ్ లో గుర్తించిన వారందరూ నూటికి నూరు శాతం చదువుకొని ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని ఆదేశించారు .ఉల్లాస్ అమ్మ అక్షరమాల పై ప్రతి గ్రామ సంఘంలో తప్పనిసరిగా చర్చించాలని చెప్పారు. జిల్లాలో ఇక్రిశాట్ సహకారంతో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి చిరుధాన్యాలు, వేరుశనగ,ఇతర పంటలు పండించే ప్రాంతాలను గుర్తించి ప్రాసెసింగ్ యూనిట్‌ల ఏర్పాటుకు (మిగతావార్త 2వ పేజీలో)

# సర్వేయర్లు భూ సమస్యలకు స్థిరమైన పరిష్కారం చూపాలి


## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్‌: గ్రామాలలో భూమి కొలతల సమస్య తీర్చుటకు గాను వ్రాత పరీక్ష ద్వారా ప్రభుత్వం ఎంపిక చేసిన మొదటి బ్యాచ్ లైసెన్స్ సర్వేయర్ల 45 రోజుల శిక్షణకాలం పూర్తయిన సంద ర్భం గా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఇట్టి సమా వేశమునకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత శిక్షణ చేసుకున్న లైసెన్స్ సర్వేలు నూతన నైపుణ్యంతో భూభారతి, ధరణి , ఎల్ ఆర్ పి సమస్యలు ఉన్న భూములను సర్వే చేసి ఖచ్చి తమైన నివేదిక అందించాలని, స్థిరమైన పరిష్కారం, ఖచ్చితమైన కొలతలు ఉండాలని ఆ విధంగా గ్రా మాలలోతహసిల్దార్, జిపిఓ సహాయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మీ మీద రైతులకు అపార నమ్మకం కలిగేలా పనిచేయాలని, ప్రభుత్వం మీ మీద పెటు ట్టకున్నా నమ్మకాన్ని నిలబెట్టి సూర్యాపేట జిల్లాను భూమి రికార్డుల విషయంలో ముందు వరుసలో నిలబెడ తారని సందర్భంగా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశ మునకు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాస్, మండల సర్వేయర్లు ఇతరులు హాజరయ్యారు

# నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం




(వార్త 2వ పేజీలో)

# బాధితుల ఇంటికే పోలీస్ వ్యవస్థ

**పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగవలసిన పనిలేదు**

**రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు జిల్లాలోనూతన కార్యచరణ**

**బాధితులు ఇంటి వద్ద నుండే ఎఫ్ఐఆర్ నమోదు**

**మహిళా పిర్యాదులపై వెంటనే బాధితుల వద్దకు మహిళా పోలీస్ సిబ్బంది :ఎస్పీ నరసింహ**



**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** జనవరిరాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ.ఫోన్ చేస్తే ఇంటికేపోలీసులువచ్చి పిర్యాదులు స్వీకరించి కేసులు నమోదు చేసి భరోసా కల్పించడం కోసం సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తుందని , అని అన్నారు. పోలీస్ స్టేషన్లకు రాలేని పరిస్థితుల్లో, ఇబ్బందుల్లో ఉన్న బాధితుల నుండి సమాచారం అందుకున్న. వెంటనే బాధితుల వద్దకు వెళ్ళి పిర్యాదు స్వీక రించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని బరోసా కల్పించా లని .పోలీసు సేవల్లో పారదర్శకత కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అమలులోకి తెచ్చిన నూతన ప్రణాళిక కార్యాచం ణను రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తామని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ అన్నారు . ఈ ప్రణా ళిక ప్రకారం ముఖ్యంగా శారీరక, దాడులకు గురైన ,వారికి ఎస్సి ,ఎస్టీ ,వర్గాల ప్రజలకు, మరియు బాలలకు, ర్యాగింగ్ కు,గురైన విద్యార్థులకు, వేధింపులకు,గురైనా మహిళలకు, ఎంతో సహాయపడనుంది అన్నారు. దీని ప్రకారం అన్ని పోలీసు స్టేషన్ల సిబ్బందికి, అధికారులకు ,ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ ప్రజలకు మరింత సులభమైన సేవలు అందించేందుకు. మరో “కీలక సంస్కరణకు శ్రీకారం “ చుట్టింది.అని తెలిపారు బాధితులు, పోలీస్ స్టేషన్?కు రాలేని పరిస్థితుల్లో ఉంటే ,వారి ఇంటికే పోలీసులు వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపినారు.వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు, లేదా భద్రతా కారణాల వల్ల ,బయటకు రాలేని బాధితులకు.ఈరకమైన సేవలు సహాయపడతాయనీ అన్నారు. ఫోన్ కాల్?, ఆన్?లైన్ అభ్యర్థన లేదా ఇతర మార్గాల ద్వారా సమాచారం అందగానే సంబంధిత ,పోలీస్ స్టేషన్ సిబ్బంది వారి ఇంటికే సకాలంలో, చేరుకుని ఫిర్యాదు నమోదు చేస్తా మని తెలిపినారు. ఈ విధానం ద్వారా ఫిర్యాదుల ప్రక్రియ మరిం త వేగవంతమవడంతో పాటు పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా శారీ రక దాడులు, ఎస్సి ,ఎస్టి , అట్రాసిటీ నిరోధక చట్టం కేసులు, బాల్య వివాహాలు, ర్యాగింగ్ నిరోధక చట్టం, మైనర్ వేదిం పులు, గృహహింస వంటి కేసుల్లో బాధితులకు .ఇది ఎంతో సహాయపడనుంది అని .ఎస్పీ నరసింహ ఐపిఎస్ అన్నారు.

# నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

జిల్లాలో నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని సమర్థవంతంగా నియంత్రించేందుకు మరింత కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందితో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, పెండింగ్?లో ఉన్న కేసుల స్థితి, కేసుల విచారణలో అధికారుల చొరవ, నేరస్తులకు కోర్టుల ద్వారా శిక్షలు పడేలా చేపడుతున్న ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా పోలీస్ శాఖ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తూ ప్రజల విశ్వాసం పొందేలా పనిచేయాలని సూచించారు. పెరుగుతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వాటి నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడద‌న్నారు. నిఘా వ్యవస్థలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.నేరం చేసినవారికి శిక్ష, నేరం చేయని వారికి రక్షణ అన్న లక్ష్యంతో పోలీస్ శాఖ పని చేయాలని, మహిళలు, చిన్నారుల భద్రతకు అత్య ధిక ప్రాధాన్యం ఇస్తూ నాణ్యమైన, సత్వర సేవలు అందించాలని అన్నారు.పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణను వేగవం తం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన రోడ్డు భద్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. జిల్లాలో దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్?ను అప్రమత్తంగా నిర్వహించాలని, రౌడీ షీటర్లు, అనుమానితులు, పాత నేరస్థులపై కఠిన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్?లైన్ బెట్టింగ్, లోన్




యాప్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే అక్రమ గంజాయి, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తిపరమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఏదైనా నేరం జరిగిన వెంటనే బాధితులు ఫోన్ ద్వారా లేదా మౌఖికంగా సమాచారం అందిస్తే, మహిళలు, చిన్నారులు తదితర బాధితులు ఇకపై పోలీస్ స్టేషన్?కు వెళ్లకుండానే వారి ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానాన్ని పోలీస్ శాఖ అమల్లోకి తీసుకొచ్చిందని జిల్లా ఎస్పీ తెలిపారు.మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు,ఆస్తివివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఈ విధానం అమలులో ఉంటుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్. బి డిఎస్పీ మల్లారెడ్డి,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్బీ డీఎస్పీ రవి, సీఐలు, ఎస్?ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ అభివృద్ధి ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

(మొదటి పేజీ తరువాయి)

అయ్యే ఖర్చు, ఇతర వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.దివ్యాంగుల ధ్రువ పత్రాల జారీలో భాగంగా ఇంకా 914 మందికి ఇవ్వాల్సి ఉందని, ఎప్పటికప్పుడు ధ్రువపత్రాలు జారీ చేస్తూనే, సదరం శిబిరాల నిర్వహణలో కొత్తగా వచ్చిన వాటిని కూడా అదే సమయంలో ప్రాసెస్ చేయాలని చెప్పారు. జిల్లాలో గ్రామైక్య సంఘాల భవనాలు, మండల మహిళా సమాఖ్యల భవనాలు, వ్యవసాయ మార్కెట్ గోదాముల నిర్మాణం ,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల భవనాల నిర్మాణానికి ఇంజనీరింగ్ అధికారులతో సంప్రదించి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పాఠశాల టాయిలెట్లు, ప్రహరీల నిర్మాణం, గ్రామపంచాయతీలు, అంగన్వాడీ బిల్డింగ్ ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితిపై నివేదిక సమర్పించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు ఎప్పటికప్పుడు ఏపీఎంలతో అన్ని అంశాలపై నిరంతరం సమీక్షించాలని ,మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకు వెళ్లే అంశాలలో ఏపీఎంలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమం మహిళలకు చేరే విధంగా పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, బ్యాంకుల ద్వారా మహిళలు తీసుకున్న రుణాల తో ఇప్పటివరకు పొందిన లబ్ది పై లబ్ధిదారుల అభిప్రాయాలను అన్నింటిని వీడియో చిత్రీకరణ చేయించాలని, సూక్ష్మ, మధ్యతరహా యూనిట్ల ఏర్పాటు ద్వారా మహిళలు మరింత లబ్ధి పొందేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ నేత నరసింహారావు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు , ఏపీఎంలు ఈ హాజరయ్యారు.

# ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం

## స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** గ్రామాల్లో ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రత్యేక నీటి సరఫరా డ్రైవ్ చేపట్టనున్నట్లు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపుకలెక్టర్ వై. అశోక్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో సంబంధిత జిల్లా అధికారులతో సమావేశంనిర్వహించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎక్కడా త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రత్యేక డ్రైవ్?లో భాగంగా గ్రామాల వారీగా బోర్లు, హ్యాండ్‌పంపులు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైప్?లైన్లు పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. పనిచేయని మోటార్లు, లీకేజీలు, బ్రేక్?డౌన్లను వెంటనే గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయాలని చెప్పారు.తాగు నీటి ట్యాంకులను శుభ్రపరచి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని , అవసరమైన చోట అదనపు బోర్లు, ప్రత్యామ్నాయ నీటి వనరులు సిద్ధం చేసుకోవాలని చెప్పారు.ప్రజల నుంచి వచ్చేతాగునీటి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు.త్రాగునీటి సమస్యలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రత్యేక



డ్రైవ్ విజయవంతానికి గ్రామ పంచాయతీ ప్రతినిధులు వినియోగించాలని, మహిళా సంఘాలు, ప్రజలు సహకరించాలని కోరారు.తాగునీటిని వృథా చేయ కుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. డిపిఓ శంకర్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు , ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ శాంత కుమారి , తదితరులు హాజరయ్యారు.

# వైభవంగా నిత్య కళ్యాణం



యాదగిరి కొండ, మేజర్ న్యూస్:యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో బుధవారం వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారు లు గర్భాలయంలోని మూలవర్లను మేల్కొల్పి నిత్యారాధనలకు శ్రీకారం చుట్టారు. బిందె తీర్థం బాలభోగం నివేదించారు. కవచమూర్తులకు సువర్ణ పుష్పాలతో అర్చన జరిపారు. వేదమంత్ర పటనాలతో అష్టోత్తరం, స్వర్ణ పుష్పారాధన పర్వాలు కొనసాగించారు. అష్టభుజ మండపంలో శ్రీ సుదర్శన నరసింహ హోమం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై కళ్యాణమూర్తులను విభవంగా సాయంత్రం అలంకార జోడు సేవల ఊరేగింపు తతంగాలను నిర్వహించారు. దర్బార్ సేవోత్సవం చేపట్టారు. రాత్రి స్వయంభులకు ఆరాధన సహస్రనామార్చన జరిపారు.బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన 14,09,513/- ఆదాయం వచ్చినదని ఆలయ అధికారులు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:**రహదారి వినియోగదారులందరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్సై తక్యుద్దీన్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు పత్రికా మీడియా, సోషల్ మీడియా, ఫ్లాట్ ఫార్ములా ద్వారా ఒక ప్రత్యేక అవగాహన ప్రచారం నిర్వహించారు. రహదారి భద్రత సందేశాలు, ప్రమాద నివారణ చిట్కాలు ,సలహా కాంటెంట్ గరిష్ట సంఖ్య లో పౌరులకు చేరేలా సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతుల ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. రహదారి వినియోగదారులందరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అతివేగాన్ని నివారించాలని, మద్యం తాగి వాహనాన్ని నడపకుండా ఉండాలని, హెల్మెట్ , సీటు బెల్టు ధరించాలని, ఇతరులకు సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించుకోవాలని తెలిపారు

# తప్పుల తడకగా ఓటర్ల జాబితా

**మోత్కూర్, మేజర్ న్యూస్:**

మోత్కూర్ మున్సిపాలిటీలో త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పురపాలక శాఖ విడుదల చేసిన ఓటర్ల జాబితా తీవ్ర లోపా లతో ఉండటంతో అభ్యర్థులు, ఆశావాహులు మాత్రమే కాకుండా సాధారణ ఓటర్లు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని కాంగ్రెస్ పట్టణ నాయకులు కారు పోతుల వెంకన్న గౌడ్ తో పాటు ఓటర్లు, అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో మృతి చెందిన ఓటర్ల పేర్లు తొలగించక‌పోవడం వల్ల ఒక వార్డు లో సుమారు 100 ఓట్లు ఉన్నాయన్నారు.ఓటర్లు తమ ఓటు ఏ వార్డులో, ఏ బూత్?లో ఉందో తెలుసుకోవడానికి అష్టకష్టాలు పడే అవకాశం ఉందని,భార్య ఓటు ఒకవార్డు లో భర్త ఓటు మరో వార్డులో ఉండడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 12 వార్డులలో ఓటర్ల జాబితా ఇంటి నంబర్ల ప్రకారం కాకుండా ఒక ఏరియాలో వుండే వారిని 1000 మంది ఓటర్లను కలిపి ఒక వార్డు చేస్తే బాగుంటుందన్నారు.సంఖ్య సమానంగా లేకపోవడం గందరగోళానికి దారి తీస్తోందని వాపోయారు. కొన్ని వార్డుల్లో 1376కు పైగా ఓట్లు ఉండగా, మరికొన్ని వార్డుల్లో వెయ్యి ఓట్లు మాత్రమే ఉండటంతో అభ్యంర్థులు ఓటర్లను చేరువ కావడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని, దీంతో ఎన్నికల ప్రచార ప్రక్రియ కూడా సజావుగా సాగే పరిస్థితి లేదన్నారు.అదే విధంగా మున్సిపల్ కార్యాలయం విడుదల చేసిన ఓటర్ల జాబితా బ్లాక్ అండ్ వైట్ రూపంలో ఉండటంతో ఓటర్లను గుర్తించడం కష్టంగా మారిందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తారు.

# గంజాయి సేవిస్తున్న ఐదుగురు నిందితుల అరెస్టు

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** గంజాయి సేవిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై రవీందర్ నాయక్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం పట్టణానికి చెందిన ఇంజమూరి యశ్వంత్, ఇంజమూరి సాయి వర్మ, మచ్చ పవన్, కొల్లోజు రోహిత్, ఒగ్గు నాగరాజులు పట్టణ శివారులో ఉన్న పాతబడిన పట్టాల ఫ్యాక్టరీ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు నిషేధిత గంజాయితో ఉండగా తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు తెలిపారు. ఐదుగురు నిందితులు ఈనెల 18వ తేదీన రెండు కేజీల గంజాయిని 20 వేల చొప్పున బీహార్ రాష్ట్రానికి చెందిన హుస్సేన్ అనే వ్యక్తి నుండి కొనుగోలు చేసి పంచుకుంటుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులందరికీ గంజాయి తాగే అలవాటు ఉందని తెలిపారు. గంజాయి నిందితుల వద్ద నుండి 20 కేజీల గంజాయి, ఐదు సెల్ ఫోన్లు రెండు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి విక్రయించిన సేవించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు ను సద్వినియోగం చేసుకోవాలి

## నల్గొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు 5 నెలల ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు కరపత్రాలను జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్, నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు 5 నెలల ఫౌండేషన్ కోర్సును రాష్ట్రస్థాయి అన్ని పోటీ పరీక్షలతో పాటుగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు బ్యాంకింగ్, ఆర్.ఆర్ బీ, ఎస్.ఎస్.సీ అన్ని ఇతర పోటీ పరీక్ష లకు శిక్షణ తో పాటు భోజన వసతి సౌకర్యాలతో పాటు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నట్లు తెలిపారు.

జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ స్త్రీ,పురుష అభ్యర్థులు అన్ని వర్గాల అభ్యర్థులు కనీసం ఏదైనా జనరల్ లేదా ప్రొఫెషనల్ కోర్సులలో డిగ్రీ పూర్తి చేసిన వారై ఉండాలని, వార్షిక ఆదాయం మూడు లక్షలలోపు ఉండాలని తెలిపారు. కళాశాలల్లో అడ్మిషన్ కలిగి, చదువు కొనసాగిస్తున్న వారు, ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు గాని దరఖాస్తు చేసుకోవద్దని స్పష్టం చేశారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 8న నిర్ణీత సెంటర్ నందు ఆఫ్ లైన్ ద్వారా ఉ.11.00 గం. నుండి మ.1.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వంద మంది అభ్యర్థులకు ఫిబ్రవరి 20 నుంచినుంచి 19 జులై వరకు ఉచిత రెసిడేన్షియల్ కోచింగ్ ఇస్తారని తెలిపారు. ఇతర వివరాలకు డైరెక్టర్ స్టడీ సర్కిల్ ఫోన్ నెంబర్ 9396621492 లో సంప్రదించాలని సూచించారు. జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి బి శశికళ, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస రావు , హౌస్సింగ్ పి. డి రాజ్ కుమార్ , సూపరిండెంట్ సుధీర్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సూర్య దినపత్రిక కాలమాలని ఆవిష్కరణ



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ను నార్కట్ పల్లి మండల తహసిల్దార్, ఎల్ వెంకటేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సూర్య దినపత్రిక నిష్పక్షపాతంగా వార్తలను రాస్తూ ప్రజల మన్ను నా పొందుతున్నదనిన్నారు. పత్రికలు ప్రజల మనోభావాలను, ఆకాంక్షలను, ఆశయాలను, ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రభుత్వా నికి ప్రజలకు వారధిగా ఉన్న పత్రికలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక మండల రిపోర్టర్ గర్దాసు వెంకటేశ్వర్లు, ప్రజా జ్యోతి దినపత్రిక రిపోర్టర్ గుండెబోయిన సత్యనారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవనం అద్భుత నిర్మాణం నాణేల శాస్త్రవేత్త రాజారెడ్డి



**నాగార్జునసాగర్,మేజర్ న్యూస్:** అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జున సాగర్ లోని బుద్ధవనాన్ని బుధవారం ప్రముఖ నాణాల శాస్త్రవేత్త, న్యూరో సర్జన్ డాక్టర్ దేమే రాజారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనంలోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి సమర్పించిన అనంతరం బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యాన వనం, స్తూప వనం సందర్శించిన అనంతరం మహా స్తూపం లోని సమావేశ మందిరంలో బుద్ధవనం ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను విశేషాలను తెలియజేసే లఘు చిత్రాన్ని వీక్షించారు. వీరికి బుద్ధవనం విశేషాలను బుద్ధవనం ఆర్ట్ అండ్ ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు వివరించారు. అనంతరం మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించిన అనంతరం బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ నాణాల శాస్త్రవేత్త రాజారెడ్డి మాట్లాడుతూ బుద్ధవనం అద్భుత నిర్మాణం అని, 2000 సంవత్సరాల క్రితం నాటి బౌద్ధ సంప్రదాయాన్ని, శిల్పకళ ను కండ్లకు కట్టినట్లుగా బుద్ధ వనములో చూపించారని ఈ విషయంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు.

## క్రీడలు ఆరోగ్యానిస్తాయి సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్



**కోదాడ, మేజర్ న్యూస్:** రిపబ్లిక్ డే సందర్భంగా న్యాయవాదులకు బుధవారం నిర్వహించిన క్రీడా పోటీలను సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్ కోదాడ కోర్టులో క్యారమ్స్ ఆడి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి వత్తిడిలో పడి ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని,ఆటల ద్వారా మానసిక ప్రశాంతత ను,శారీరక, మానసిక ఉల్లాసం కోసం క్రీడలు దోహదం చేస్తామన్నారు.ఎప్పుడూ కేసులు,కక్షిదారులు అంటూ న్యాయవాదులు తమ విలువైన సమయాన్ని కోర్టులోనే గడుపుతున్నారని,ఇలాంటి సందర్భాల్లోనే న్యాయవాదులు తమ నైపుణ్యాలను వెలికితీసి, ఆహ్లాదకరమైన జీవితాన్ని గడుపుతూ, ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జిస్ కె భవ్య, ఉమర్, జాకీయా సుల్తానా, బార్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు చింతకుంట్ల చింతకుంట్లలక్ష్మీనారాయణ రెడ్డి, రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, యడ్లపల్లి, కోడూరు వెంకటేశ్వరరావు,బండారు రమేష్ బాబు, హుస్సేన్,నవీన్,ంజ చలం,సీనియర్ న్యాయవాదులు యలక సుధాకర్ రెడ్డి, దేవబత్తిని నాగార్జున రావు, పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య,సాధు శరత్ బాబు,ఎం.రాజారాం, దొడ్డ శ్రీధర్,ఆవుల మల్లిఖార్జున్, పాషా, పెద్దబ్బాయి,ధనలక్ష్మి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ దారికోసం ధర్నా



**నాగారం,మేజర్ న్యూస్:** నాగారం మండల పరిధిలోని పేర బోయిన గూడెం ఇసుక రీచ్ లో బుధవారం జాజిరెడ్డి గూడెం ఇసుక ట్రాక్టర్లు మా బాటకు రాకూడదని కోరుతూ గ్రామస్తులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం లో బాట పంచాయతీ విషయాన్ని కలెక్టర్ దృష్టి కి తీసుకు వెళ్ళగా రెండు లక్షల రూపాయల కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి కేటాయించగా తహసిల్దార్ శ్రీకాంత్ జాజిరెడ్డి గూడెం బాటకు మట్టి పోయకుండా పెరబోయిన గూడెం బాటకు నామ మాత్రంగా మట్టి పోసి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డాడని ఆరోపించారు. జాజిరెడ్డి గూడెం తహసిల్దార్ వర్ధమానుకోట రెవెన్యూ నుండి జాజిరెడ్డి గూడెం ఇసుక ట్రాక్టర్లు నడిపిస్తానని ప్రజలపై దౌర్జన్యం చేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాడు అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 500 వందల బండ్లు ఒకే రోడ్ పై నడుస్తున్న ఉండడం వలన గ్రామం లోకి స్కూల్ బస్ లు స్కూల్ టీచర్ లు రాలేని దుస్థితి ఏర్పడింది అని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటి కైన జిల్లా కలెక్టర్ స్పందించి జాజిరెడ్డి గూడెం తహసిల్దార్ పై చర్యలు తీసుకొని ఇసుక రిచ్ ల బాట పంచాయతీ నీ పరిష్కరించాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో ఐ ఎన్ టి సి స్టేట్ జనరల్ సెక్రటరీ యరగని నాగన్న, గరిడేపల్లి మండలం అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, వెలిదండ గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య, గరిడేపల్లి మండలం ప్రధాన కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లుచేతుల మీదుగా వెలిదండ గ్రామానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ,అవసరమైన కుటుంబాలకు తక్షణ సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో యూత్ నాయకులు చెన్నగాని వెంకన్న, చెన్నగాని శంకర్ పాల్గొన్నారు.

## సోమనబోయిన భద్రమ్మ మృతి బాధాకరం



**రామన్నపేట, మేజర్ న్యూస్:** ప్రొఫెసర్ సోమనబోయిన సింహాద్రి మాతృమూర్తి సోమనబోయిన భద్రమ్మ మృతి చెందడం బాధాకరమని తెలంగాణ పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామంలో భద్రమ్మ దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా ఆమెచిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉస్మానియా మాజీ వైస్ ఛాన్సలర్ రవి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, సుధాకర్, పరమేష్ యాదవ్, గోపాలకృష్ణ యాదవ్, శ్యాంసుందర్,కాశీరాములు, పాల్గొన్నారు.

## క్రషర్ పొల్యూషన్‌తో పంటలకు నష్టం



**బొమ్మలరామారం మేజర్ న్యూస్:** మండలంలోని మైలారం గ్రామంలో ఉన్నటువంటి క్రషర్ వలన పంటలు దెబ్బతింటున్నాయని మైలారం గ్రామానికి చెందిన అమోగ్ రెడ్డి మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేయగా బుధవారం క్రషర్ ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ తాము మైనింగ్ సేఫ్టీ అధికారుల మని చెప్పారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ప్రెషర్ వలన పొల్యూట్ అయ్యే అవకాశం ఉన్నట్లయితే వారు పరిశీలిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఏనుగు కొండల్ రెడ్డి తోపాటు యువకులు పాల్గొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన రెవెన్యూ అధికారులు ఆరే వెంకట్ రెడ్డి, సర్వేరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో పాల్గొన్న పోలీసులను సస్పెండ్ చేయాలి






### దళితుల ప్రాణాలను తీసిన పోలీసులను ప్రజాప్రతినిధులు కాపాడడం సరి కాదు

### మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్, అఖిల పక్ష నేతలు

**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పట్టణంలోని దళిత వర్గానికి చెందిన కర్ల రాజేష్ పోలీసుల చిత్రహింసల వల్ల లాకప్ డెత్ కు గురై మరణించి రెండు నెలలు గడుస్తున్నా రాష్ట్ర మంత్రివర్యులు కనీసం నోరు విప్పకపోవడం విచారకం మని ,ఇకనైనా మౌనం విడనాడి తక్షణమే స్పందించాలని అఖిలపక్షం నేతలు డిమాండ్ చేశారు. బుధవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన పోలీసులపై మరియు ఇతర శాఖల అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో పలువురు మాట్లాడారు. ఏపూరి రాజు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ కర్ల రాజేష్ ను పోలీసులు చట్టవిరుద్ధంగా అదుపులోకి తీసుకుని తీవ్రంగా చిత్రహింసలు పెట్టడం వల్లనే చనిపోయాడనే విషయం ప్రజలందరికి తెలుసు. అయితే కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన పోలీసుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ కు ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా ఎంఎలచవతీతీచ కాపాడుతున్నారని అన్నారు. పోలిసులు నమోదు చేసిన కేసులో ఏ1 గా ఏఎసచవతీతీచ సురేష్ రెడ్డి, ఏ2గా సిఐ ప్రతాపలింగంలను చేర్చారని , మరి ఏ2 గా ఉన్న సీఐ ప్రతాప లింగంను సస్పెండ్ చేసినప్పుడు ఏ1 ఏగా ఉన్న ఎసచవతీతీచ సురేష్ రెడ్డిని ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానంగా పని చేయడం లేదని అన్నారు. రాజేష్ లాకప్‌డెత్ లాంటి దారుణమైన సంఘటన మరెక్కడా జరగలేదని అన్నారు. అందువల్ల ఇలాంటి దారుణమైన సంఘటన ఇంకా ఎక్కడ కూడా జరగకుండా చూడాలనే ఉద్దేశంతో గత 55 రోజులుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని అన్నారు. ఫిబ్రవరి 5న ఛలో కలెక్టరేట్ పిలుపునిస్తున్నామని, అన్ని పార్టీలు భాగస్వాములు కావాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూబొల్లం మల్లయ్య యాదవ్ అనే వ్యక్తిని రాజకీయంగా బలి చేయడానికి ఉత్తమ్ దంపతుల ఆదేశాలతోనే అమాయకుడైన దళిత యువకుడు కర్ల రాజేష్‌ని పోలీసులు చిత్ర హింసలకు గురిచేసి అతని హత్య కు కారణమయ్యారూ అన్నారు. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు, కోదాడలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం, కేవలం సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించిన 12 లక్షల రూపాయల విషయంలో కర్ల రాజేశ్ అనే ఒక దళిత యువకుడిని లక్ష్యంగా చేసుకుని అతన్ని చిత్రహిం సలకు గురిచేసిందని విమర్శించారు. రాజకీయంగా నన్ను అణగదొక్కాలని మంత్రి గత 20 మంత్రిసంవత్సరాలుగా చేయని ప్రయత్నం లేదని, అవేవి సఫలం కాకపోవడంతో ఇలాంటి చిల్లర ప్రయత్నాలు చేశారని, రాజకీయంలో కోట్ల రూపాయలు నష్టపోయిన నేను ఈ 12 లక్షల రూపాయలకు ఆశపడ్డానంటే ప్రజలు ఎలా దీనిని నమ్ముతారని ప్రశ్నించారు. రాజేశ్ కుటుంబానికి న్యాయం జరిగే విషయంలో మా పోరాటాలు మేము నిర్వహిస్తామని, అలాగే మంద కృష్ణ మాదిగ ఏ పిలుపునిచ్చినా దానికి మా పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, బిజెపిజిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి బిజెపిశ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు మేకల శ్రీనివాస్ రావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు, టిడిపి రాష్ట్ర నాయకులు ఓరుగంటి ప్రభాకర్,రఫీ - ,సంజీవ్ నాయక్, మామిడి అంజయ్య గోపాల్ యాదవ్, కాంపాటి వీరస్వామి గొడ్డలి నరసయ్య, సీపీఐ న్యూడెమోక్రసీ నరసింహారావు, ఉదయగిరి, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు , మాలమహానాడు - పిట్టల బ్యాగ్యమ్మ , మరియు వివిధ సంఘాల పార్టీల నాయకులు , యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు, ఏపూరి సత్యరాజు, పిడమర్తి చిన్న వెంకట్రావు, కుడుముల శ్రీను, దుడ్డెల గోపి, పిడమర్తి పెద్ద వెంకట్రావు, కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు, గుడిపాటి కనకయ్య, లంజపల్లి శ్రీను, కొండపల్లి సూర్య ప్రకాష్, ఆకారపు కొండలు, బొడ్డు కుటుంబరావు, దాసరి రవి, పంది సాయి, కర్ల శివ, జోగు సైదులు, కుడుముల వేణు, కర్ల కమల్, పాల్గొన్నారు.

# గుట్టలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయంబండారు విజయలక్ష్మి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** బుధవారం రోజు యాదగిరిగుట్ట పట్టణంలో లక్ష్మీ ఫంక్షనాలు బిజెపి ఎన్నికలసమావేశం మున్సిపల్ ఎన్నికల సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి బండారు విజయలక్ష్మి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా విజయలక్ష్మి, అశోక్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన యాదగిరిగుట్ట లో బిజెపి జెండా ఎగరడంఖాయం ఎన్నడూ లేని విధంగా పట్టణంలో ప్రజలు బిజెపి ని విశేషంగా ఆదరిస్తున్నారు. ఇంత స్పందన చూస్తే నాకు కూడా ఎంతో సంతోషంగా ఉంది యువ కార్యకర్తలు పార్టీకి వెన్నుముక గా ఉన్నారు. ప్రతి సమస్య పైన భక్తుల సౌకర్యాల మీద, పట్టణ ప్రజల సమస్యల మీద, కాంగ్రెస్ నాయకుల అవినీతి మీద పట్టణ బిజెపి పోరాటం చూస్తుంటే పట్టణ బిజెపి అద్భుతంగా పోరాటం చేస్తుంది. కావున 12 వార్డుల్లో కసిగా పనిచేసి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ యొక్క పార్టీ అక్కడ మోడీ ప్రధానిగా ఉండాలంటే ఇక్కడ కిందిస్థాయి కార్యకర్తలను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఈ ప్రజల పైన ఉంది. కావున అవినీతి లేని మున్సిపల్ కోసం ప్రజా సమస్యలను తీర్చడానికి బిజెపి కంకణబద్ధులై ఉంది కావున పట్టణ ప్రజలు ప్రలోభాలకు లోను కాకుండా పనిచేసే వారి కోసం ఓటు వేసి బిజెపిని గెలిపించాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ ,జిల్లా కౌన్సిలర్ ఆకుల చంద్రమౌళి ,ఎన్నికల కన్వీనర్ లంకలపల్లి శ్రీనివాస్, తాళ్ల భాస్కర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్ ,మందోజు నరేష్ ,కార్యదర్శులు ప్రభాకర్,సురేష్ ఆలేటి కర్ణ ,సీనియర్ నాయకులు రంగసత్యం,బంధారపు మల్లేష్ ,శ్యాంసుందర్ ,బోడ సురేష్ ,వెంకటరెడ్డి ,అశోక్ ,నరేష్ పాల్గొన్నారు.

## జర్నలిస్టు రాంరెడ్డిని పరామర్శించిన నర్సింహారెడ్డి

నేరేడుచర్ల, మేజర్ న్యూస్: పట్టణానికి చెందిన జర్నలిస్టు మానుకొండ రాంరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి కావడం జరిగింది. బుధవారం బిఆర్ ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు రాంరెడ్డిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు రాంరెడ్డి రోడ్డు ప్రమాదానికి గురి కావడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ బాబు, బిఆర్ ఎస్ నాయకులు అప్పిరెడ్డి జయ బాబు పిచ్చిరెడ్డి గుర్రం మార్కండేయ పాల్గొన్నారు.



## నేడు చిలుకూరుకు మందకృష్ణ మాదిగ రాక



**చిలుకూరు, మేజర్ న్యూస్:** చిలుకూరు మండలంలోని బెతవోలు గ్రామం మరియు జెర్రిపోతుల గూడెం, ఆచార్యుల గూడెం,చెన్నారి గూడెం గ్రామాలలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జన సమీకరణ చేస్తు కర్ల రాజేష్ మరణానికి కారుకులైన ఎస్సై సురేష్ రెడ్డి, డిఎస్పి శ్రీధర్ రెడ్డి, ఎస్పీ నరసింహలను అందర్నీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ, గురువారం కర్ల రాజేష్ ర్యాలీ సభకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారు. ర్యాలీ సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్ర ́మంలో ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్య క్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శ్రీను మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు మేరిగా రామారావు వంగూరి రమేష్, మేరమ్మ, నెమ్మది సరోజన, వంగూరి గురవయ్య, వంగూరి జ్యోతి, వెంకట్ నర్సమ్మ ఉప్పమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం నిర్వహణ



**మిర్యాలగూడ(మాడ్గులపల్లి)మేజర్ న్యూస్:** తెలంగాణ పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధిసంస్థఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం కొత్తగూడెం గ్రామం లో నిర్వహించిన గోపాలమిత్ర పశువైద్య శిబిరాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ గడ్డం పద్మ ప్రభాకర్ రెడ్డి,ఉపసర్పంచ్ సింగం పరమేష్, లుప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి సంక్షేమ కోసం ఏర్పాటు చేసిన గోపాల మిత్ర పశు వైద్య శిబిరాలను పశు పోషకులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువైద్య శిబిరంలో గ్రామానికి చెందిన 32 గేదెలకు పరీక్షలు నిర్వహించి పలురకా లవ్యాధులనిగుర్తించిసంబంధించిన వైద్యాన్ని అందించినట్లు మండల పశువైద్యాధికారి రుద్రాక్షి వినయ్ కుమార్ తెలిపారు . వీటితోపాటు 40 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ జానయ్య, పాడి రైతులు బిక్ష రెడ్డి, శివలింగం, రాజు, హరీష్ రెడ్డి, నరేష్, శంకర్, వెంకన్న, లింగ స్వామి, డాక్టర్ సాయిరాం ,గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ , గోపాల మిత్ర రవి, సిబ్బంది రాకేష్,కొత్తగూడెం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కొనసాగుతున్న ప్రధానమంత్రి సంసద్ క్రీడ పోటీలు



**రాజపేట,మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం లో భాగంగా రాజపేట గురుకుల పాఠశాలల నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడ పోటీలను రెండవ రోజు రాజపేట సర్పంచ్ కోయ మధు టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. క్రీడాకారులు ఉత్సాహంగా వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ మంగళగిరి వేణు,కుమ్మరి లక్ష్మణ్,మల్యాల భరత్,మెందు భగవాన్ రెడ్డి,సాధనబోయిన శంకర్,చిగుళ్ల బీరయ్య,ఎక్కలదేవి శ్రీహరి,పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరి పాటించాలి

## సీఐ ప్రభాకర్ రెడ్డి



**బీబీనగర్,మేజర్ న్యూస్:** రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని సీఐ ప్రభాకర్ రెడ్డి అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం సిఐ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చాలామందికి హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు బలమైన గాయాలయి మృతి చెందినట్లు తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్? ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు. అతివేగంతో వాహనాలు నడపడం,మద్యం సేవించి డ్రైవింగ్? చేయడం,మొబైల్? ఫోన్? ఉపయోగించడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.ట్రాఫిక్? నిబంధనలు ఉల్లంఘించడం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాహనదారులకు ఫైన్ వేయడం మా ఉద్దేశం కాదని వారి ప్రాణరక్షణ మా బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ,టోల్ ప్లాజా సిబ్బంది,పోలీస్ సిబ్బంది,వాహనదారులుపాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తా

**నాపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం**

**నా లాగిన్ వివరాలను కింది స్థాయి సిబ్బందికి ఎవరికీ ఇవ్వలేదు**

**ఈ నెల 10వ తేదీన దినపత్రికలో ప్రచురితమైన వార్తకు ఎలాంటి సంబంధం లేదు**

**మండల వ్యవసాయాధికారి ఎస్.పద్మజ**

**మునుగోడు,మేజర్ న్యూస్:** రైతుల సంక్షేమం కోసం తాను నిరంతరం పనిచేస్తానని మండల వ్యవసాయాధికారి ఎస్.పద్మజ అన్నారు.ఈ నెల 10వ తేదీన వ్యవసాయ శాఖ పరువు తీస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కథనంలో ఏవో విధులను నిర్వహిస్తున్న ఏఈఓ అని,ఏవో లాగిన్ లో ఏఈఓ పనులు చేస్తున్నాడని ప్రచురితమైన కథనంపై ఖండిస్తూ బుదవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి వార్తకు నాకు ఎలాంటి సంబంధం లేదనీ ఆమె స్పష్టం చేశారు.తన లాగిన్ వివరాలను తాను ఎప్పుడూ ఎవరికీ ఇవ్వలేదన్నారు.ఒకవేళ ఇవ్వాల్సి వస్తే జిల్లా వ్యవసాయ అధికారి అనుమతి మేరకు నా లాగిన్ దుర్వినియోగ పర్చని సంబంధిత ఏఈఓ ల దగ్గర వార్త పూర్వకంగా తీసుకుని ఇస్తాను అని పేర్కొన్నారు.తన విధి నిర్వహణలో పై అధికారుల సూచనలు పాటిస్తూ పూర్తిస్థాయి పారదర్శకతతో పనిచేస్తున్నానన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి చర్యలు తాను చేపట్టలేదని పేర్కొన్నారు.కొంత మంది కావాలని నా మీద అసత్య ఆరోపణలు చేశారని తెలిపారు.మండల రైతులకు ఎల్లప్పు డూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే నా లక్ష్యం అన్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియపరచుతానన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా ఉంటాం

## ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ



**మునుగోడు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా ఉంటాం అని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ అన్నారు. బుదవారం మండలంలోని రత్తిపల్లి గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్షకు సంబంధించి ఉచితంగా స్టడీ మెటీరియల్ మరియు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణపేద విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించేలా ప్రోత్సహించడమే ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో గురుకుల పాఠశాలల్లో సీటు సాధించడం ఎంతో కీలకమని, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఈ మెటీరియల్?ను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నంద్యాల నర్సిరెడ్డి, ఉపాధ్యాయురాలు అయిషా సుల్తానా, అంగన్వాడి టీచర్ మంగమ్మ, మరియు విద్యానిర్విజ్ఞ ఫౌండేషన్ అధ్యక్షుడు బొలుగూరి ముఖేష్, మాజీ సర్పంచి రాజేష్ గౌడ్, గాదే జగదీష్, శివరాజు, బొలుగురి మహేందర్, రాకేష్, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చండూర్, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని. గుండ్లపల్లి గ్రామంలో బుధవారం నక్క యాదయ్య ఆకస్మిక మృతి చెందడంతో విషయం తెలిసిన వెంటనే గుండ్రపల్లి మాజీ సర్పంచ్ ఉజ్జని ఉష అనిల్ రావు. వారి కుటుంబాన్ని పరామర్శించి పది వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అలాగే వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదు కుంటామని భరోసా ఇచ్చారు. మృతి చెందిన వారి బంధువులు పాల్గొన్నారు.

## నర్సరీ పనులను పరిశీలించిన సర్పంచ్..

**నూతనకల్, మేజర్ న్యూస్ః**



మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నూతన నర్సరీలో జరుగుతున్న పనులను సర్పంచ్ పాండవుల లింగయ్య బుధవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శృతి, ఉపాధి హామీ టి ఏ శ్యామల, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డైరీ ఆవిష్కరణ



**నేరేడుచర్ల మేజర్ న్యూస్:** పిఆర్‌టియు టిఎస్ నేరేడుచర్ల మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు య డ వెల్లి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ నీ మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి రాష్ట్ర ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పి సత్యనారాయణ రెడ్డి చల్లా ప్రభాకర్ రెడ్డి గార్లు మాట్లాడుతూ పిఆర్టియు సంఘం నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పట్ల కృషి చేస్తుందని అదేవిధంగా డైరీ అనేది ప్రతి ఉపాధ్యాయునికి ఎంతో సమాచారాన్ని,అనేక రకాల జీవోలను అందిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అయిన బట్టు మధు మాలోతు బాలు పరశురాం మరియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్ రెడ్డి కే శ్రీనివాస్ రెడ్డి కే సైదులు మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ దీప్లా నాయక్ రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సిహెచ్ వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ ఆర్ సత్యనారాయణ మండల అసోసియేట్ అధ్యక్షులు ఎం వెంకటరెడ్డి మండల కార్యదర్శి డి నాగయ్య మండల నాయకులు పి రవి జానకి రాములు అంజయ్యపాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** ఈనెల 23 నుండి 30వ తారీకు వరకు జరగబోవు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను నల్లగొండ జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో సల్వాది మోహన్ బాబు, చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, మాజీ చైర్మన్ రేగట్టే రాజ శేఖర్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ వారాల రమేష్, రేగట్టే నవీన్ రెడ్డి, గడుసుశశిధర్ రెడ్డి, చీర లింగస్వామి, మూడో వార్డు సభ్యులు కూకుంట్ల శ్రీకాంత్, శంకర్, సాయి, సతీష్, శివాజీ, పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన..



**నూతనకల్, మేజర్ న్యూస్ః** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ నేడు (గురువారం) మండలానికి విచ్చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలోని బక్కహేమ్లా తండలో ఇటీవల నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి మండలంలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేసి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్ర`మంలో పాల్గొననున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## గంజాయి కేసులో నిందితుడు రిమాండ్

**మోత్కూర్,మేజర్ న్యూస్:** గంజాయి సరఫరా కేసు లో పరారీలో ఉన్న నిందితుడు భువనగిరికి చెం దిన మహేష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 4 న పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో మోత్కూర్ కు చెందిన యువకుడు సందీప్ కు గంజాయి సరఫరా చేసేందుకు ఓ వ్యక్తి వస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీసులు అప్రమత్తమై సందీప్‌ను పట్టుకోగా, సప్లయర్ మహేష్ తప్పించుకొని పరారయ్యారు. మహేష్ కోసం గాలింపు చేపట్టిన పోలీసులు భువనగిరి ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించి అతనిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని సిఐ సి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మోత్కూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డు భద్రత, ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాల వేగ నియంత్రణకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలలో దేశంలో మరణాలు,గాయాల పాలవుతున్న సంఖ్య రోజు,రోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం వాహనాదారులు అతివేగంతోనే నడపడం వల్లనే జరుగుతున్నాయని, మరికొంతమంది మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లాంటి తగు జాగ్రత్తలు తీసుకోకుండా ప్రయాణాలు చేయడం మరో కారణమని పేర్కొన్నారు. వాహనాల వేగ నియంత్రణ చర్యలకై కేంద్ర ప్రభుత్వం జనవరి 1నుంచి 31 వరకు మాసోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. ఈ మాసోత్సవాలలో భాగంగా వాహనాల వేగ నియంత్రణకై పట్టణంలోని ఇండస్ట్రీలు, బస్టాండ్ , ప్రధాన చౌరస్తాలతో పాటు ఆటో, వివిధ డ్రైవర్లకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం జ్యుడీషియల్ గా నిలుస్తందన్నారు.ఈ రోడ్డు ప్రమాదాలలో భాగంగా 333 సొసైటీ ఏడికేట్ చేయవల్సిందని, సి.వి.ఆర్. చట్టాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలలో కొన్ని చోట్ల గుంతల మయంగా మారాయని, రోడ్లను పూడ్చి వేయుటకు ప్రభుత్వ ఉద్యోగులు, వైద్య, పోలీస్ సిబ్బంధితో పాటు జర్నలిస్టులు కూడా ఒక బాధ్యతగా భావించి చొరవ చూపాలన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు తమ వాహనాలను ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ట్రాఫిక్ పై ప్రజల భద్రత పట్ల చైతన్యం కల్పించేందుకు మీడియా, పోలీసులు సమన్వయంతో పని చేస్తే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించుకోవచ్చునని తెలిపారు.ఈ సమావేశంలో ఎస్సై కొంపల్లి సతీష్, ఏఎస్సైలు వెంకన్న, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2న తిరుమలగిరికి మందకృష్ణ మాదిగ

## - ఎమ్మార్పీఎస్ మండల సన్నాహక సభ



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** నవంబర్ 16న చిలుకూరు పోలీస్ ల చిత్రహింసల వల్ల పోలీస్ కస్టడీలో మరణించిన కోదాడ పట్టణ కేంద్రానికి చెందిన కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేసి సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 2న తిరుమలగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిధిగా హాజరువుతున్నారని అన్నారు. ఈ సభను విజయవంతం చేయాలనీ కోరుతూ బుధవారం మామిడాల, జలాల్ పురం గ్రామాలలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్బంగా సోమన్న మాదిగ మాట్లాడుతూ చిలుకూరు పోలీసుల చేతిలో లాకప్ డెత్ కు గురైన కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా కోదాడ కేవలం సిఐ ప్రతాపులింగంను సస్పెండ్ చేసి పోలీసు ఉన్నతాధికారులు చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఈ కేసులో ప్రత్యేక సంబంధం ఉన్న నాటి కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి వెంటనే ట్రాన్స్ఫర్ చేసి చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేయడం పోలీసు ఉన్నతాధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి నిందితుడైన సురేష్ రెడ్డి ఎసచవతీతీచ ని కాపాడుతున్నారని తెలిపారు.వెంటనే కర్ల రాజేష్ హత్యకు ప్రధాన కారణం నాటి చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి సర్వీస్ నుంచి తొలగించి వెంటనే హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5వ తేదీన సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగే మహా ధర్నాకు తిరుమలగిరి మండల కేంద్రం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఫిబ్రవరి 2న తిరుమలగిరి లో జరిగే మండల సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు కందుకూరు శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు పడిశాల ,ప్రశాంత్ మాదిగ,దంతాలపల్లి యాకన్న .దంతాలపల్లి సోమన్న. దంతాలపల్లి రాజు, జలాల్ పురం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్రబెల్లి శ్రీను పులి వెంకన్న కొమ్ము వెంకటేష్ నవీన్ సురేష్ సంతోష్. తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల ఆరోగ్యమే ధ్యేయం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** గ్రామ ప్రజల ఆరోగ్యమే తన ధ్యేయమని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బిబినగర్ పట్టణంలో నెలకొన్న మురుగునీటి పారుదల సమస్యను పరిష్కరించేందుకు సర్పంచ్ బుధవారం ప్రత్యేక చొరవ తీసుకుని గత కొన్ని రోజులుగా 7వార్డులో డ్రైనేజీ కాలువలు పాడైపోయి మురుగునీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించి వెంటనే ఆ సమస్యను పరిష్కరించేందుకు పారిశుద్ధ్య సిబ్బందితో కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూడికను స్వయంగా దగ్గరుండి తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రొడ్డ శ్రీనివాస్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో సీఎం రేవంత్ రెడ్డిపై ఎస్సై రవీందర్ నాయక్ ఫిర్యాదు,, చేశారు. ఇటీవల ఒక సభలో బిఆర్ఎస్ పార్టీపై, చేసిన అనుచిత వ్యాఖ్యలతో పాటు, హింసను ప్రేరేపించేలా పలు వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ పై చర్యలు తీసుకోవాలంటూపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్ బాబు, దొండపాటి అప్పిరెడ్డి, జయబాబు, పిచ్చిరెడ్డి, చిత్తలూరు సైదులు,తాళ్లూరు సాయి తెలిపారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు, అన్ని రంగాలలో రాణించాలని, టాలెంట్ టెస్ట్ లో విద్యార్థులు చక్కని ప్రతిభ కనపరిచారని, సమాజ నిర్మాణంలో సాంఘిక శాస్త్రానికి బోధించే ఉపాధ్యాయులకు ముఖ్య పాత్ర ఉందని ఎంఈఓ మంజూషా రాణి అన్నారు. బుధవారం సోషల్ ఫోరం జిల్లా ఆధ్వర్యంలో మండల స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్టును తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా విజేతలు తెలుగు మీడియం మొదటి బహుమతి అక్షర జెడ్పిహెచ్ ఎస్ వీరారెడ్డిపల్లి ,ద్వితీయ బహుమతి కార్తీక్ జెడ్పిహెచ్ఎస్ మాదాపూర్, తృతీయ బహుమతి లిఖిత్ కుమార్ జెడ్పిహెచ్ఎస్ వీరారెడ్డిపల్లి ,ఇంగ్లీష్ మీడియం మొదటి బహుమతి శశాంక జెడ్పిహెచ్ ఎస్ దత్తాయపల్లి, ద్వితీయ బహుమతి అరుణ్ జెడ్పిహెచ్ఎస్ మాదాపురం ,తృతీయ బహుమతి మనిశ్వర్ జెడ్పిహెచ్ ఎస్ దత్తాయి పల్లి లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర అభ్యాసన భవిష్యత్తులో పోటీ పరీక్షలకు ఎంతో చక్కగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ ను మండలంలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యులు సుజాత, ప్రమీల, మధుకర్ ,అశోక్, విజయ్ కుమార్ ,దశరథ ,కవితలు నిర్వహించారు. అనంతరం ఎంఈఓ ను సోషల్ ఫోరం తరపున సన్మానించారు.

# విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందజేత




**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** స్థానిక పిఎంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షలు నిర్వహించడం జరిగింది. కాగా ఆయా పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్ఎం బట్టు మధు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి భయాందోళనకు గురికాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పరీక్షలకు సమర్థం కావాలని కోరారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతిభా పరీక్షలు నిర్వహించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం సంకల్పం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జానయ్య, శ్రీనివాస్, సత్య నారా యణ,నాగార్జున్ రెడ్డి,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సోషల్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులకు బహుమతులు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండల సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ సోషల్ టెస్ట్ మధ్యాహ్నం గరిడేపల్లి హైస్కూల్ నందు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ఇంగ్లీష్ మీడియం విభాగం లో పొనుగోడు హైస్కూల్ విద్యార్ధిని సాత్విక సిరి ప్రథమ స్థానంలో, గడ్డి పల్లి హైస్కూల్ విద్యార్ధిని వైష్ణవి ద్వితీయ స్థానంలో, తెలుగు మీడియం విభాగం లో వెల్దండ హైస్కూల్ విద్యార్థులు విజయ్ ప్రథమ స్థానంలో, లావణ్య ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేత లకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి, తదుపరి జిల్లాస్థాయిలో టాలెంట్ టెస్ట్ ఫిబ్రవరి మొదటివారంలో ఉంటుంది అని నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాసు, పి.నాగరాజు, సి.వి.రావు, బచ్చలకూరి నాగయ్య, సునిత, జ్యోతి, రవి, సతీష్, కమల, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలంతా ఐక్యం కావాలి: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**తుర్కపల్లి , మేజర్ న్యూస్:** బీసీలంతా ఏకతాడి పైకి వచ్చి, బీసీల అందరూ ఐక్యం కావాలని, బీసీ ,ఎస్సీ , ఎస్టీ ,రాజకీయ, ఆర్థిక సామాజిక వాట దక్కాలంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీతోనే సాధ్యమని, బీసీల పోరాటం కోసం ,సంక్షేమం పోరాటం చేయవలసిన అవశ్యక వచ్చిందని, ఇకనుండి ప్రతిబిసి నడుం బిగించిపోరాటం చేయవలసిందనని,తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి, సంగ్య తండా, రాంపూర్ తండా, బాబుల నాయక్ తండ ,పెద్ద తండా, రుస్తాపురం ,ధర్మారం, రామోజీ నాయక్ తండ ,గొల్లగూడెం, పల్లె పహాడ్ ,మోతి రామ్ తండా గ్రామాల్లో టిఆర్పి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 11 గ్రామాల్లో కలిపి 1500 మంది వివిధ పార్టీల నుండి టీఆర్పీ పార్టీలో తీన్మార్ మల్లన్న సమక్షంలో చేరారు .అనంతరం ధర్మారం గ్రామంలోని శ్రీ సాయిరామ కళ్యాణ వేదికలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరగాలంటే టీఆర్పీ పార్టీతోనే సాధ్యమని అన్నారు. తుర్కపల్లి మండలంతో బీసీ శంఖారావాన్ని పూరించినట్లు అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పార్టీని విస్తరింప చేస్తామని అన్నారు. రాబోవు ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్పి పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెట్టి గెలిపిస్తామని అన్నారు .ఈ భూమి మనది గువ్వ మనది అందరం కలిసి పంచుకొని తిందామని అన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో ఎక్కడనాకార్యకర్తకు ఏకష్టం వచ్చినా ఆపదవచ్చిన ఆదుకుంటానని అన్నారు. పిఆర్పి పార్టీ కత్తెర గుర్తు వచ్చిందని ఆ గుర్తుని మర్చిపోవద్దని అన్నారు. తెలంగాణలో ఉన్న బీసీలందరూ ఐక్యం తోటి పోరాడి బీసీ ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరిపైనే ఉందని అన్నారు. వెనుకబడిన తరగతుల వాళ్ళమేనని అన్నారు .బీసీలకు అన్యాయం జరుగుతుందని బీసీలందరం ఐక్యంగా ఉంటే బీసీ సీఎం ఎందుకు కాదని ఆ దమ్ము ధైర్యం మన పార్టీ వద్ద ఉందని అన్నారు.

తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తే 78 ఏళ్ల రెడ్డి, దొరల దోపిడీ పాలనాకు చరమగీతం పాడుతామని అన్నారు. గత 15 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని ,ఈ రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో పూర్తిగా విఫలమైందని, మహిళలకు 2500, వృద్ధాప్య పెన్షన్ 4000 ఇస్తామని మాట ఇచ్చి తప్పిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ప్రభుత్వానికి రాబోవుకాలంలో ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు .త్వరలో పార్టీ లక్ష్యాలను భవిష్యత్తు కార్యాచరణను రాష్ట్రవ్యాప్తంగా వివరిస్తూ కార్యకర్తల్లో నాయకుల్లో ఉత్సాహాన్ని నింపుతానని అన్నారు .ఈ కార్యక్రమంలో టిఆర్పి వర్కింగ్ ప్రెసిడెంట్ సూదగాని హరిశంకర్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలబోయిన ఓదెలు యాదవ్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ , ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మిరి శెట్టి నరసింహులు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్, జిల్లా నాయకులు ధనావత్ బిక్కు నాయక్, పాంగల కిష్టయ్య, మోత్కుపల్లి రఘు, మహాదేవుని శ్రీనివాస్, కోడూరి కొమరయ్య, గంధం నాగరాజు,గోనె కృష్ణ, గుండెబోయిన కృష్ణమూర్తి , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలే నా బలం.. బలగం



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలే తన బలం బలగం అని పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కలిసికట్టుగా కెసిఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేంతవరకు కష్టపడి పని చేయాలని శాసన మండలి సభ్యుడు మంకెన కోటిరెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గుల పల్లి మండలం ఇస్కబావిగూడెం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తంగేళ్ల సీతారాంరెడ్డి మరికొందరితో కలిసి ఎమ్మెల్సీ కోటిరెడ్డిని మర్యాదపూ ర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ హయంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు గాను పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆరచవతీతీచస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఒకే ఒక్క ఓటుతో ఓటమి చెందిన తంగేళ్ల లలితసీతారాంరెడ్డితో మాట్లాడి అధైర్య పడవద్దు గ్రామపంచాయతీ అభివృద్ధికిప్రజలసమస్యలపరిష్కారానికి అన్ని విధాలఅండదండగా ఉండిఆదుకుంటానని అభయమిచ్చారు. ఈకార్య క్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వల్లపుదాస్ సంధ్య చంద్రశేఖర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పుట్ట లక్ష్మమ్మ శ్రీనివాస్, రాచూరి ప్రశాంత్, తో పాటు వల్లపు దాస్ అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బుర్రి బాలచందర్ గౌడ్ కు ఘన సన్మానం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని పడమటిసోమారం గ్రామానికి చెందిన కేంబ్రిడ్జ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ డైరెక్టర్ డాక్టర్ బుర్రి బాలచందర్ గౌడ్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైయస్సార్ కడపజిల్లాలో అరుదైనగౌరవం దక్కింది. జమ్మల మడుగు మండలం ఆదర్శ గ్రామమైన యస్ ఉప్పలపాడు గ్రామంలోకేంబ్రిడ్జ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఎం కమ్యూనిటీ హాల్ ఏర్పాటులో తనదైన పాత్ర పోషించి నిర్ణిత గడువులోపు పూర్తి చేసినందుకు హాల్ ప్రారంభోత్సవంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐఏఎస్ అధికారి కె. విజయానంద్ బుర్రి బాలచందర్ గౌడ్ చేసిన పనితీరును గుర్తించి ఆయనను శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన




**అడ్డగూడూరు,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని చిర్ర గూడూరు గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షన్ష్ ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏరైవ్ ఏలైవ్ 2026 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఎసచవతీతీచ మాట్లాడుతూ..డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని,ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు టు వీలర్ వెహికల్స్ ఇవ్వకూడదు అన్నారు.వాహనాలకు ఇన్సూరెన్స్ పేపర్లు దగ్గర ఉంచుకోవాలని,ఓవర్ స్పీడ్ వాహనాలు నడపొద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చిర్రగూడూర్ గ్రామ సర్పంచ్ సోమ నారాయణగౌడ్, ఉప సర్పంచ్ షీలా లింగమల్లు, కూటి కంటి రమేష్ , వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు,యువకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలు



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మండలం నేరడ గ్రామంలో భక్త మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం చేనేత సహకార సంఘ భవనంలో మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిరియాల వెంకటేశం,ఉప సర్పంచ్ మిర్యాల మహేందర్, కందగట్ల గణేష్, ముశం శ్రీనివాసులు, గంజి కృష్ణయ్య, గంజి పరమేష్, కర్నాటి హరికృష్ణ, మిరియాల వెంకన్న, ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్ల దగ్ధమైన సామాగ్రి పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ, మేజర్ న్యూస్ :** దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్ లో నివాసముంటున్న పున్న అలివేలు ఇంట్లో ఇటీవల విద్యుత్ షాక్ సర్క్యూట్ అయి ఇంట్లో ఉన్న సామాగ్రి దగ్దం అయినందున బుధవారం ఎమ్మెల్యే బాలు నాయక్ వారి స్వగృహానికి వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే బాలునాయక్ భరోసా కల్పించారు. వారితో పాటు దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజీ జడ్పీటీసీ రేణుక, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కలలు కనండి.. సాకారం చేసుకోండి




**చింతపల్లి, మేజర్ న్యూస్:**విద్యార్థులు కలలు కనండి.. కలలను సాకారం చేసుకోండి అని దేవరకొండ ఆర్డిఓ . రమణారెడ్డి విద్యార్థులకు సూచించారు. పీఎం శ్రీ జెడ్పిహెచ్ ఎస్ విటినగర్ హై స్కూల్లో పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పుస్తకాల పంపిణీలో పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి తహిసిల్దార్ విజయలక్ష్మి, గోడకొండ్ల సర్పంచ్ కాశగోని .వెంకటయ్య, ఫౌండేషన్ చైర్మన్ చెల్లం. పాండు రంగారావు,మాజీ సర్పంచ్ కొండూరు .శ్రీదేవి శ్రీనివాస్, ఇంచార్జ్ ఉపాధ్యాయులు అన్వర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,రవికుమార్, వార్డు నెంబర్ తమ్మడగోని . శంకర్ ,గ్రామ పెద్దలు కనిగిరి.గోవర్ధన్ , చిల్డ్రన్ స్పెషలిస్ట్ .డాక్టర్ .రాజేష్, పూర్వ విద్యార్థులు రాజేష్ సాగర్, లక్ష్మణ్ సాగర్ ,ప్రవీణ్ శర్మ, సద్దాం, గోవింద రాజు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పలు సమస్యలపై ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఆర్డీవో, ఎమ్మార్వో, సర్పంచ్, గ్రామ పెద్దలు, సూర్య నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. పోల .అశోక్ సూర్య రిపోర్టర్ ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ(వేములపల్లి), మేజర్ న్యూస్:** వేములపల్లి మండల కేంద్రంలోని హరిజనవాడకు చెందిన పుట్టల మార్తమ్మ, ఎన్ ఎస్ పి క్యాంపు దుర్గానగర్ కు చెందిన షేక్ సన లు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. స్థానిక పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కేతవాత్ శంకర్ నాయక్ మృతదేహాలను సందర్శించిఇరువురి మృతదేహాలపైపూలమాలలువేసినివాళులర్పించారు. అనంతరం వృత్తుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా షేక్ సన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ , రూ.5వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీసభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులుముదిరెడ్డి నర్సిరెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య,మాజీ ఎంపీటీసీలు రావు ఎల్లారెడ్డి గంజి శ్రీనివాస్ , గ్రామశాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న తో పాటు స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అధిక శాఖలు కలిగి ఉన్న రెండో బ్యాంక్

### బ్యాంక్ రాష్ట్ర చైర్మన్ కే ప్రతాపరెడ్డి
### వినియోగదారులకు మెరుగైన సేవకోసమే
### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన భవనం ప్రారంభం



**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్:**నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సాగర్ రోడ్డు లోని విష్ణు కాంప్లెక్స్ లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కొండమల్లేపల్లి శాఖ నూతన భవన ప్రారంభోత్సవం ను బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాష్ట్ర చైర్మన్ కె. ప్రతాప రెడ్డి తమ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో, మెరుగైన సేవలు అందించడానికి బ్యాంకు విషయాలను దృష్టిలో ఉంచుకొని ఈబ్యాంక్ నూతనభవనం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, బ్యాంక్ ఖాతాదారుల సదస్సులో చైర్మన్ ప్రతాప రెడ్డి మాట్లాడారు. బ్యాంక్ సాధించిన ప్రగతిని వివరిం చారు. బ్యాంకు సేవలు రాష్ట్ర ప్రజలకు మరింత చేరువ చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 934 శాఖలు, 17 రీజనల్ బిజినెస్ కార్యాలయాలతో కొనసాగుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాఖల పరంగా ఎస్బిఐ మొదటి స్థానం ఉండగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు రాష్ట్రంలోనే శాఖల పరంగా రెండో స్థానం పొంది అతిపెద్ద బ్యాంక్గా అవతరించింది అన్నారు. ప్రస్తుతం దాదాపు 1 కోటి మంది చేరువలో ఖాతాదారులకు బ్యాంక్ విశేష సేవలందిస్తోంది అని తెలియజేశారు.నూతన భవన ప్రారంభోత్సవం సందర్భంగా బ్యాంక్ తరపున భారీ రుణాలను అందజేశారు.స్వయం సహాయక సంఘాలకు 5.22 కోట్ల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఏఐఎఫ్ పథకం కింద ఐదుగురు రైతులకు ట్రాక్టర్ రుణాలను మంజూరు చేశారు. అనంతరం బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల డిపాజిట్ పథకాలు, తక్కువ వడ్డీకే ఇచ్చే బంగారు రుణాలు మరియు డిజిటల్ బ్యాంకింగ్ సేవల గురించి చైర్మన్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం, Thats మేనేజర్ విజయ్, భాస్కర్ గౌడ్ , చీఫ్ మేనేజర్ (బిజినెస్) దేవేందర్ , సీనియర్ మేనేజర్ (ఆపరేషన్స్) సి.హెచ్. వెంకటేష్ , ఏఎంహెచ్ మేనేజర్ భాస్కర్ , కొండమల్లెపల్లి బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ మరియు ఇతర శాఖల మేనేజర్లు, బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారులకు అన్నప్రాసన,అక్షరాభ్యాసం



**మిర్యాలగూడ (మాడ్గులపల్లి) మేజర్ న్యూస్:**మిర్యాలగూడ నియోజకవర్గం ఐసిడిఎస్ దామచర్ల ప్రాజెక్టు మాడ్గులపల్లి మండలం, సెక్టార్ పరిధి ఇందుగుల గ్రామ పంచా యతీలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన వేడుక తోపాటు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ లక్ష్మి, పల్లె దవఖాన వైద్యాధికారి డా.పర్వీన్‌లుపాల్గొని మాట్లాడారు.గర్భిణీ స్త్రీలుసరైన పౌష్టికాహారం తీసుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారాని తెలిపారు. పౌష్టికాహారంతో పాటుగర్భిణీలుఅంగన్వాడీకేంద్రంలో అందించే అదనపు ఆహారాన్నితీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు ప్రతి బుధవారం క్రమం తప్పకుండా టీకాలు వైద్య ఆరోగ్య చేసి తల్లి బిడ్డల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి అవసరమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు, గర్భవతి అని తెలిసిన మొదటి నెల నుండి 9 నెలలు వరకు 12 కేజీలు అదనంగా బరువు పెరగాలని అంగన్వాడి టీచర్ , ఆశవర్కర్ ల సలహా సూచనలు తీసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డకి జన్మనివ్వాలని , బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 7వ నెల నుండి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అందించే బాలాంతం తో పాటు అదనపు ఆహారం ఇవ్వాలన్నారు. బిడ్డకు మూడేళ్లు పడేసరికి అంగన్వాడికేంద్రానికి పంపించాలని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో విద్యని అందించడం జరుగుతుందన్నారు . దీంతో పిల్లలు శారీరకంగా మానసికంగా సాంఘికం గా అభివృద్ధి చెందుతారనితెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగమణి ఎఎనచవతీటీచం సునీత,ఆశ వర్కర్ చంద్రకళ, తో పాటు అంగన్వాడి కేంద్రం పరిధిలోని గర్భిణీలు చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు



**రాజపేట,మేజర్ న్యూస్:** శ్రీ భక్త మార్కండేయ జయంతిని రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో బుధవారం ఆలయ కమిటీ, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం రాజాపేట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో భక్త మార్కండేయుడికి, శివుడికి, అంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి జెండా ఆవిష్కరణ, మార్కండేయ మహాముని జయంతి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా విచ్చేసిన భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విరాళాలను అందజేసిన భక్తులకు ఆలయ కమిటీ ద్వారా శాలువాలతో ఘనంగా సత్కారాన్ని నిర్వహించారు. సాయంత్రం శ్రీ మార్కండేయ మహాముని పల్లకి సేవను గ్రామంలోని ప్రధాన వీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి పాటలు పాడుతూ భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వైరాగ్యం చంద్రశేఖర్, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆడెపు శ్రీశైలం, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం రాజాపేట గౌరవ అధ్యక్షుడు ఆడెపు లక్ష్మీనారాయణ, అధ్యక్షులు చిన్నం వెంకటరమణ, ఉపాధ్యక్షులు బిర్రు బాలకిషన్, ఆడెపు రాజు, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల సాయికృష్ణ, సహాయ కార్యదర్శి గర్దాసు శ్రీశైలం, కోశాధికారి చుంచు నారాయణ, కమిటీ సభ్యులు పొట్టబత్తిని వెంకటేశం, నాయకులు ఆడెపు పాండరి, పొట్టబతిని నరేందర్, ఆడెపు గణేష్, శేఖర్, సకినాల లక్ష్మణ్, ఉపేందర్, శ్రీనివాసులు, చిరంజీవిలు, ఆడెపు రమేష్, వెంకన్న, ఉపేందర్, చిన్నం సంతోష్ కుమార్, సకినాల బిర్రు శ్రీనివాసులు, సురేష్ బాబు, సామల సురేష్, పొట్టబత్తిని చంద్రమౌళి, గొట్టిపాముల వంశీకృష్ణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**మిర్యాలగూడపట్టణంలోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం - 327 (ఐ ఎన్ టి యు సి అనుబంధం) యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిననూతనసంవత్సరం 2026 క్యాలెండర్, డైరీలను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు .తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం- 327యూనియన్ మిర్యాలగూడ డివిజన్ ప్రధానకార్యదర్శి పోనుగోటి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సరం క్యాలెండర్ డైరీ ఆవిష్కరణలో విద్యుత్ ఉద్యోగులుఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా సానుకూలంగాస్పందించి సమస్యల పరిష్కారానికి తన వంతుకృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 యూనియన్ డివిజన్ అధ్యక్షుడు వై ఆంజనేయులు, టిజిఎస్పీడీసీఎల్ కంపెనీ సహాయ కార్యదర్శి రవి నాయక్,సత్తార్, రమణారెడ్డి,శ్రీధర్‌రెడ్డి, శ్రీహరి వెంకటేశ్వరావు,కుమార్ , శ్రీధర్ రెడ్డి, బాలరాజు, 327 యూనియన్ డివిజన్ కమిటీ సభ్యులో పాల్గొన్నారు.

## ప్రాణ రక్షణకు హెల్మెట్ తప్పనిసరి




**బీబీనగర్,మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీఐ ప్రభాకర్ రెడ్డి అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం సిఐ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రమాణాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చాలా మందికి హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు బలమైన గాయాలయి మృతి చెందినట్లు తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్? ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు. అతివేగంతో వాహనాలు నడపడం,మద్యం సేవించి డ్రైవింగ్? చేయడం,మొబైల్ ఫోన్ ఉపయోగించడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాహనదారులకు ఫైన్ వేయడం మా ఉద్దేశం కాదని వారి ప్రాణరక్షణ మా బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఎస్సై విజయ,టోల్ ప్లాజా సిబ్బంది,పోలీస్ సిబ్బంది,వాహనదారులుపాల్గొన్నారు.

## సీఎం కప్-2026 క్రీడా పోటీలు ప్రారంభం



**మునగాల, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో సీఎం కప్-2026 కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బరాకతిగూడెం (ఆకుపాముల కాంప్లెక్స్) నందు వాలీబాల్ క్రీడలను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు ఘనంగా బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని , శారీరక దారుఢ్యం పెరుగుతుందనిఅన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడల ద్వారా యువత దురలవాట్లకు దూరంగా ఉండి, మంచి నడవడికతో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.అనంతరం ఆకుపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ క్రీడలను మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు,వ్యాయామ ఉపాధ్యాయులు అజామ్‌బాబా, నరసమ్మ కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్ర మంలో బరాకతిగూడెం గ్రామ సర్పంచ్ చల్ల గురవయ్య, ఎంపీవో నరేష్, బరాకతిగూడెం గ్రామ కార్యదర్శి శ్వేత, పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి బంధువుల ఇండ్ల పై ఏసీబీ అధికారుల సోదాలు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** హనుమకొండ అడిషనల్ కలెక్టర్, ఇంచార్జీ జిల్లా విద్యాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వెంకట్ రెడ్డి ఒక పాఠశాల అనుమతి రెన్యూవల్ కోసం రూ.60 వేలు లంచం తీసుకుంటూ గతేడాది డిసెంబర్ 4నఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. అక్రమఆస్తుల కేసు పరిశోధన లో భాగంగా వెంకట్ రెడ్డి అక్రమ ఆస్తుల పై ఏసీబీ అధికారులు సోదాలు ముమ్మరం చేశారు.అందులో భాగంగా బుధవారం ఏసీబీ అధికారుల బృందం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సాయి రెసిడెన్సీ లో నివాసం ఉంటున్న వెంకట్ రెడ్డి బందువుల ఇంటితో పాటు మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామంలోని బంధువుల ఇండ్లలోను సోదాలు చేస్తున్నారు. సోదాలకుసంబందించివివరాలను అధికారులు వెల్లడించలేదు.